RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి112 పేజీలు 04 సోమవారం06అక్టోబర్2025

## ఐదు చలాన్లు ఉంటే లైసెన్స్ రద్దు!



మన సాక్షి గొంతుక డెస్క్ మీ వాహనంపై ఐదుకు మించి పెండింగ్ చలాన్లు ఉన్నాయా? అయితే తస్మాత్ జాగ్రత్త! వాటిని సకాలంలో చెల్లించకపోతే మీ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే విధానం త్వరలోనే రాబోతున్నది. చలాన్లను 45 రోజులకు చెల్లించకపోతే వాహనం సీజ్ చేస్తారు. ఈ మేరకు కేంద్ర రవాణాశాఖ 'సెంట్రల్ మోటార్ వెహికిల్స్ రూల్స్-1989'లో పలు కీలక సవరణలు చేసింది.

## హామీలుబారెడుఅమలు మూరెడు



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఆటో డ్రైవర్ల సేవలో' పథకంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.చంద్రబాబు హామీలు బారెడు.. వాటి అమలు మాత్రం మూరెడు. ఏ పథకం అమలు చేసినా సగం సగమే. అన్నింటా కోతలే. నేడు ఆటో డ్రైవర్ అన్నలకు చంద్రబాబు చేసింది ఘరానా మోసం. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఎన్నికల్లో ఊదర గొట్టిన ప్రసంగాలకు, అమలు చేసిన ఆటో డ్రైవర్ సేవలో 15 వేల పథకానికి పొంతనే లేదు

# రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తే తగిన గుణపాఠం నేర్పుతాం

మన సాక్షి గొంతుక డెస్క్ ఎన్నో పోరాటాలు, ఉద్యమాల తర్వాత 42 శాతం రిజర్వేషన్లు సాధించాం. 50 శాతం సీలింగ్ ఉందని రిజర్వేషన్లు గిట్టని కొందరు ప్రజల్లో దుష్ప్రచారం చేస్తున్నారు. బీసీ ప్రజలకు న్యాయమైన వాటా వస్తుందంటే కొందరు కోర్టుకు పోయి అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్నారు. అగ్రకులాలకు లేని 50 శాతం సీలింగ్, బీసీలకు ఎందుకు?. బీసీలు పోరాడి సాధించుకున్న రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తే తగిన గుణపాఠం నేర్పుతాం. అనవసరంగా రిజర్వేషన్లను వ్యతిరేకించి గ్రామాల్లో శాంతియుత వాతావరణం చెడగొట్టొద్దు. అగ్రకులాల జనాభా 6 శాతం ఉంటే 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. బీసీలకు ఇంకా అన్యాయం జరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. దీనిని కూడా ఓర్వకపోతే సహించం." అని హెచ్చరించారు.





## బాకీ కార్డులు కాదు.. జూట కార్డులు

మన సాక్షి గొంతుక డెస్క్ బిఆర్ఎస్ పార్టీ సృష్టించినవి బాకీ కార్డులు కాదు జూట కార్డులు అని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఫైర్ అయ్యారు.ప్రభుత్వంపై అసూయతో 22 నెలల్లోనే బాకీ కార్డులు సృష్టించేంతగా వారిని కాల్చేస్తున్నది అని పదేండ్ల పాలనలో ఇంటికో ఉద్యోగం చెబితే ఇచ్చారా..? దళిత ముఖ్యమంత్రి చెబితే చేసారా..? మూడు ఎకరాల భూమి చెబితే ఇచ్చారా..? డబుల్ బెడ్ రూమ్ ఇచ్చారా..? ఏదీ లేదు బి ఆర్ ఎస్ పాలనలో ప్రజలు అప్పుల కుప్పలో పడ్డారు.



## డార్జిలింగ్ లో 20 మంది మృతి

మన సాక్షి గొంతుక డెస్క్ పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ భారీ వర్షాలు, కొండచరియల భారీ పతనంతో ఆదివారం అతలాకుతలం అయిందిపగబట్టిన ప్రకృతి వైపరీత్యాల దుర్ఘటనలలో 20 మంది మృతిచెందారు. పలువురు కొండచరియలు విరిగిపడ్డ ఘటనలలో గాయపడ్డారు. రాత్రి నుంచి వదలకుండా కురుస్తోన్న భారీ వర్షాలతో జనజీవితం స్తంభించింది

# రాజీనామా ప్రచారం నమ్మవద్దు..

మన సాక్షి గొంతుక డెస్క్ నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం లేదని అన్నారు. నేనంటే గిట్టని వాళ్లు నాపై దుష్ప్రచారం చేస్తున్నారని రాజీనామా అనే ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దన్నారు. నేను రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని క్లారిటీ ఇచ్చారు. కాగా పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పీకర్ విచారణ చేస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేయబోతున్నారని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. రాజీనామా విషయంలో కాంగ్రెస్ పార్టీ, తన అనుచరులతో ఈ పాటికే దానం చర్చించారని, ఆదివారం సాయంత్రమే ఆయన రాజీనామా చేసే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో స్పందించిన దానం జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు.



# వ్యక్తి అదృశ్యం

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రామకృష్ణాపూర ఎస్సై జి,రాజశేఖర్



మన సాక్షి గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లారామకృష్ణాపూర్పెద్దపల్లికి చెందిన ఎల్పుల కుమారస్వామి %ూ/శీ% ఎల్లయ్య, వయస్సు:-40, కులం :- గొల్ల, అను వ్యక్తి ఇచ్చిన దరఖాస్తు ప్రకారం, రామకృష్ణాపూర్ లోని అబ్రహం నగర్ లో నివాసం ఉండే తన తండ్రి అయిన ఎల్పుల ఎల్లయ్య, తండ్రి పేరు, పరుశరాముడు, వయస్సు:-70, కులం :-గొల్ల, వృత్తి :-కూలీ, తేది :-02-10-2025 రోజున ఉదయం 10:00 గంటలకు మేకలు మేపడానికి ఇంట్లో నుండి భయటకు వెళ్లినాడని, సాయంత్రం 05:00 గంటలకు మేకలు ఇంటికి రాగా తన తండ్రి మాత్రం ఇంటికి తిరిగి రాలేదని, ఎంత వెతికిన ఆచూకీ దొరకలేదని తేది :-03-10-2025 రోజున దరఖాస్తు ఇవ్వగా, మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# జడ్పీటీసీ సీటుపై ఉత్కంఠ





మన సాక్షి గొంతుక గోదావరిఖని పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల కుర్తి మండల జడ్పీటీసీ సీటు ఎస్సీ జన రల్ సీటు ఖరారు కావడంతో స్థానిక రాజ కీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థుల ఎంపిక కోసం వ్యూహరచనలో నిమగ్నమయ్యాయి. గ్రామాల పరిధిలో ప్రచారం ఇప్పటికే ప్రారంభమైది. కాంగ్రెస్ - బీఆర్ఎస్ మ ధ్య హెూరాహెూరీ పోటీ నెలకొనే సూచ నలు కనిపిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ నుంచి బండి (సూర) సునీత పోటీ చేయనున్నారు. ఆమె సర్పంచ్ గా పనిచేసిన అనుభవం కలిగి ఉండగా, భర్త సూర సమ్మయ్య బసం త్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ యూనియన్ అధ్యక్షుడిగా పనిచేసి స్థానిక కార్మికుల్లో పట్టు సాధించారు. అలాగే సమ్మయ్యకుఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులు ఉండటం, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మద్దతు లభించడం సునీతకు అదనపు బలాన్ని అందిస్తోంది. గ్రామ స్థాయిలో కేడర్ మద్దతు, పార్టీ శ్రేణుల ఆదరణతో ఆమెకు టికెట్ దక్కే అవకాశాలు బలంగా ఉన్నాయని హెూరాహెూరీ పోరు ఖాయంసునిత సమ్మయ్యకాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఆమె ప్రచారం వేగంగా సాగుతోంది.నవీన్ కు పార్టీ ఆశీస్సులు (బీఆర్ఎస్) బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇం. కజపూరి నవీన్ విద్యావంతుడు. మండల పరిధిలో గట్టి పరిచయం, పార్టీ కేడర్పైబలమైన ఆధిపత్యం కలిగి ఉన్న ఆయ నకు పార్టీ ఆశీస్సులు గట్టిగా ఉండటం గ్రామాల్లో నేరుగా ప్రజలను కలుస్తూ ప్రచారం మొదలుపెట్టారు. పార్టీ శ్రేణుల మద్దతు, నాయకత్వ పటిమ కారణంగా ఆయన అభ్యర్థిత్వం దాదాపు ఖాయమని భావిస్తున్నారు. ఇతర నేతల లెక్కలు..ఈ సీటుపై ప్రధానంగా కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్యే పోటీ కనిపిస్తున్న ప్పటికీ, కొందరు మాజీ ప్రజాప్రతి నిధులు, కొత్తగా ఎదుగుతున్న నేతలు కూడా ఆసక్తి చూపుతున్నారు. పార్టీ టికెట్ రాకపోతే స్వతంత్రంగా పోటీ చేయాలనే ఆలోచనలో కొందరు ఉన్నా రని సమాచారం.హెూరాహెూరీ పోరు రంగం సిద్ధం రోజురోజుకీ ఈ సీటుపై పోటీ మరింత రసవత్తరంగా మారుతోంది. అభ్యర్థుల ఎంపికలో కుల సమీకరణాలు, పార్టీ కేడ ర్ బలం, ఆర్థిక స్థోమత కీలక పాత్ర పోషించనున్నాయి. రాజకీయ వర్గాల అంచనా ప్రకారం ఈ సీటుపై తుది పోటీ మాత్రం సునీత(కాంగ్రెస్), నవీన్ (బీఆర్ ఎస్) మధ్య హెూరాహెూరీగా సాగనుంది.



# గడ్డం వెంకటస్వామి ఘనంగా 96వ జయంతి

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని పరిశ్రమ ప్రాంతం.శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కేంద్రమంత్రి వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్మిక లోక నాయకులు శ్రీ గడ్డం వెంకట్ స్వామి (కాకా) గారి 96వ జయంతి సందర్భంగా రామగుండం జీఎం ఆఫీస్ టర్నింగ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుత కాకా గారు దేశ రాజకీయాల్లోనే కాదు, కార్మికుల హక్కుల సాధనలో కూడా అజరామరమైన చరిత్ర సృష్టించారు. ఆయన చూపిన ప్రజా సేవా మార్గం మనందరికీ ప్రేరణగా నిలుస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో అన్ని స్థానాల్లోనూ
# కాంగ్రెస్ గెలవాలి

: చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ అన్నారు. ఆదివారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో అయ్యారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ సమన్వయ లోపం రాకుండా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, గత ప్రభుత్వ వైఫ ల్యాలు, అక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలియజేశారు. జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

అక్టోబర్ 5 మనసాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 1987-88 పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం పిఎస్ గార్డెన్ లో సమావేశం నిర్వహించారు,అనంతరం చిన్నప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాలతో ఒకరినొకరు ఆత్మీయత అనురాగాలతో పలకరించుకున్నారు,ఈ కార్యక్రమంలో ఏనుగు కరుణాకర్ రెడ్డి,పారుపెల్లి బాలకృష్ణ,బొబ్బల ఇంద్రారెడ్డి,గుండెగాని అయిలయ్య గౌడ్,తుమ్మల సత్తిరెడ్డి,బుర్ర యాదగిరి గౌడ్, నాగం సత్తిరెడ్డి,బట్టు సుధాకర్,నోముల అనంతరెడ్డి,దిగోజు దయాకర్,నోముల నరసింహారెడ్డి,దంతూరి వెంకటేశం,బూరుగు జయమ్మ, తవిటి కుసుమ కుమారి, విజయనిర్మల,అరుణ నాగుల కొండల్ రావు,చిన్నం స్వామి తదితరులు పాల్గొన్నారు,



# గోదావరి బ్రిడ్జి సమ్మక్క సారక్క గద్దెలు. పరిశీలించిన ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని పరిశ్రమ ప్రాంతం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు గోదావరి బ్రిడ్జి సమీపంలోని సమ్మక్క సారక్క గద్దెలు పునర్నిర్మాణ పనులను పరిశీలించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, పునర్నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులు కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని సూచించారు.పనుల నాణ్యతను కాపాడుతూ గడువు లోపల పూర్తి చేయాలని సూచించిన ఎమ్మెల్యే గారు, ఈ ప్రాంతం భక్తుల రాకపోకలకు ముఖ్యమైనదని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ. లింగస్వామి మహంకాళి . బొత్తల రాజేష్. గట్ల రమేష్.. బాలరాజ్. ముస్తఫా. దులికట్ట సతీష్.పాల్గొన్నారు...



# ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

అక్టోబర్ 5 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో సరస్వతీ విద్యాలయం పాఠశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య ని సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా ఉత్తమమైన వృత్తి కావున అందరు ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం ని ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలని అన్నారు,దేశ నిర్మాణం లో ఉపాధ్యాయ వృత్తి మరువలేనిది అని ప్రశంసించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు ఐలయ్య,చెరుకు విష్ణు,యాసిన్, సుధాకర్,లలిత,మహేశ్వరి, సంతోష,సంధ్య,మాధవి, కృష్ణవేణి,గంగా,లక్ష్మి, రేణుకా,ఉపేంద్ర,లావణ్య, తదితరులు పాల్గొన్నారు,



# నూతన కుమ్మరి సంఘం ఎన్నిక

అక్టోబర్ 5 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండలం కూరేళ్ళ గ్రామం లో కుమ్మరి సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,అధ్యక్షునిగా మారుపాక నరసింహ,ఉపాధ్యక్షుడిగా మారుపాక ఐలయ్య, కార్యదర్శిగా మారుపాక పరశురాములు,కోశాధికారి మారుపాక యాదయ్య,గౌరవ అధ్యక్షులు నిమ్మనగోటి మల్లయ్య,కార్యవర్గ సభ్యులు గా మారుపాక సత్తయ్య, మారుపాక అంజయ్య, మారుపాక మల్లేష్,నిమ్మన గోటి మల్లయ్య,మారుపక మల్లేష్,నిమ్మనగోటి నరసయ్య లను ఎన్నుకోవడం జరిగింది,నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు,



### ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధన ప్రతి

## ఒక్కరూ కృషి చేయాలి

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 05 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని శివాజీ కమిటీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం పెగడపల్లి గ్రామంలోని పెద్దలు, యువకులు కమిటీని ఎన్నుకున్నారు. విగ్రహ కమిటీ అధ్యక్షుడిగా ఉయ్యాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి గా ఉల్లెందుల రాజ శేఖర్, ఉపాధ్యక్షులు గా నేదరి సాయికృష్ణ, పాదం కార్తీక్, కళ్ళేపల్లి సుధాకర్, మాదారపు కార్తీక్ రావు, కోశాధికారిగా గంగ సాగర్, సహాయ కార్యదర్శి గా బండారి అఖిల్, కన్నం పవన్, దాసరి సాయి కృష్ణ, నరేష్,ప్రచార కార్యదర్శులు భోగ లతీష్, సంధవేనీ నవీన్, బైరా కమలాకర్, సిరవేణి విక్రమ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు...

# జాగృతి అధ్యక్షురాలికి... ధన్యవాదాలు

# తెలియజేసిన పాండురంగారెడ్డి




( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 5:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో.. పాండురంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ని నగరంలోని జాగృతి ప్రదాన కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తనను రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడిగా నియమించనందుకు పూల బోకేను అందజేసి కృతజ్ఞతలు తెలియజేసారు. తనతో పాటు మహేశ్వరం నియోజకవర్గ జాగృతి ఇంచార్జీ నియమితులయిన అందుగుల సత్యనారాయణ,రంగారెడ్డి జిల్లా జాగృతి మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య, జాగృతి రాష్ట్ర కమిటీ సభ్యులు కోల శ్రీనివాస్, అర్చన సేనాపతి నాయకులు ఉండెల బాబురావు,సభావట్ గణేష్ నాయక్,రవి నాయక్ సుజాత అర్చన సేనాపతి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం పాండురంగా రెడ్డి మాట్లాడుతూ అధ్యక్షురాలు తనకు అప్పగించిన జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలను, సంస్థ నియమాలకు లోబడి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాగృతి అభివృద్ధి కోసమే వినియోగించి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతూ, పేదల పక్షాన నిలబడి పార్టీ, ప్రజల అభిమానాన్ని చూరగొనేలా కృషి వచేస్తాని తెలిపారుకప్పాటి పాండురంగా రెడ్డిఅధ్యక్షురాలు తనకు అప్పగించిన జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలను, సంస్థ నియమాలకు లోబడి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాగృతి అభివృద్ధి కోసమే వినియోగించి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతూ, పేదల పక్షాన నిలబడి పార్టీ, ప్రజల అభిమానాన్ని చూరగొనేలా కృషి వచేస్తాని తెలిపారు.



## రాష్ట్ర నాయకుడికి విజయదశమి శుభాకాంక్షలుపాశంనరసింహారావు

### మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయికుమార్ కి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన.. పాశం నరసింహారావు

(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 5:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన పాశం నరసింహారావు మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ.. మాట్లాడుతూ.. మత్స్యకారుల సమస్యలపై పలు అంశాలపై రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడడం జరిగిందని తెలియజేశారు అదేవిధంగా నా దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్యని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే చర్యలు చేపట్టే విధంగా ప్రయత్నిస్తున్నానని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్ కి శాలువాతో సన్మానించి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు..రాజు యాదవ్ పాల్గొనడం జరిగింది

### ఫ్రీ బస్ అడిగింది ఎవరు?.చార్జీలు

## పెంచమన్నది ఎవరు?




(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 05:) ఇచ్చిన ఆరు గారెంటీలలో ఫ్రీ బస్ పై రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆడవాళ్లకు ఫ్రీబస్ అని ఇప్పుడు చార్జీలు పెంచి మగవాళ్ళ జేబులు ఖాళీ చేయడం సరికాదని హెచ్చరిస్తున్నాం. ఫ్రీ బస్ అడిగింది ఎవరు ఇప్పుడు చార్జీలు పెంచమన్నది ఎవరు ప్రజలను మభ్యపెట్టి ఎక్కువ శాతం లో డబ్బులు వసూలు చేయడం సరికాదని మీకు చేతనైన హామీలు మాత్రమే ఇచ్చి ప్రజల్లోకి రావాలి మీరు ఇదే ధోరణిలో వెళితే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల గుణపాఠం చెప్తారని హెచ్చరిస్తున్నాం ఇప్పటికైనా పెంచిన చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాం

### అంతర్జాతీయ నెల్సన్ మండేలా ఆదర్శ శాంతి

## పురస్కారం ప్రధానోత్సవం...




మన సాక్షి గొంతుక గోదావరిఖనిజాతీయ ఎస్. సి. కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ చేతుల మీదుగా ప్రముఖ సామాజిక కార్యకర్త ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి. స్వప్న మహేష్ కు ఇటీవల ఢిల్లీ కి చెందిన ఫేమస్ పీపుల్ ఇండియా వరల్డ్ సంస్థ ఫౌండర్ రాజేష్ పండా ఆధ్వర్యంలో ఢిల్లీ లో ప్రత్యేక్ష అంతర్జాతీయ నెల్సన్ మండేలా ఆదర్శ శాంతి పురస్కారం -2025 కార్యక్రమం ఇటీవల జరిగింది. అని వార్య కారణాల వల్ల ఆ కార్యక్రమం కు హాజరు కాకపోవడం వల్ల ఆ సంస్థ నిర్వాహకులు కొరియర్ ద్వారా పంపించారు. అంతర్జాతీయ నెల్సన్ మండేలా ఆదర్శ శాంతి పురస్కారం తిరిగి స్థానిక అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్ లో జరిగిన అల్లాయ్ బల్లయ్ కార్యక్రమనికి ముఖ్య అతిధులు వడ్డేపల్లి రామ్ చందర్ జాతీయ ఎస్. సి. కమిషన్ సభ్యులు దాసరి స్వప్న మహేష్ ను అభినందించి శాలువా తో సత్కారించి, మెడల్ వేసి, అవార్డు ను ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఎస్. ఆర్. వి. న్ పాఠశాల కారస్పాండంట్ సూర్యదేవరా. వెంటటేశ్వర్ రావు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కానిగంటి. శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం ముఖ్యులు బొంకురి. మధు, పలు సామాజిక సంఘాల భాద్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు



### నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలేరు నియోజకవర్గం

## ఆత్మ కమిటీ ఛైర్మన్ చావా శివరామకృష్ణ

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 5 //మన సాక్షి గొంతుక//మండల పరిధిలోని జింకలగూడెం గ్రామానికి చెందిన గ్రేటర్ ఇన్ఫ్రా ఛైర్మన్ సయ్యద్ ఇమామ్ సోదరుడు అయిన సయ్యద్ సిలార్ సాహెబ్ కుమారుడు అయిన సయ్యద్ మౌలానా జునైద్ రిసెప్షన్ కు వెళ్లి నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ ఇన్ఫ్రా ఛైర్మన్ సయ్యద్ ఇమామ్ పాలేరు నియోజకవర్గం ఆత్మ కమిటీ ఛైర్మన్ చావా శివరామకృష్ణ తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు బత్తుల రవికుమార్ సయ్యద్ ఇమామ్ సయ్యద్ సైదా షేక్ అన్వర్ సయ్యద్ చిన్న సైదా సయ్యద్ సైదా జాఫర్ అజీమ్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు

# ముదిరాజ్ ఐకమత్యానికి నిదర్శనం



శంషాబాద్, అక్టోబర్ 5 (మన సాక్షి గొంతుక):శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మహిళా మండలి ప్రాంగణం ఆదివారం రోజు ముదిరాజ్ బంధుమిత్రుల సందడితో మార్మోగింది. ముదిరాజ్ సమాజం ఐకమత్యం, సాంస్కృతిక చైతన్యం, సామాజిక బంధుత్వానికి ప్రతీకగా “ఆత్మీయ సమ్మేళనం %-% ధూంధాం కార్యక్రమం” అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకను శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాకారుల ఆటపాటలు, ధూంధాం దప్పు చెప్పులు, సంగం పిల్లల సంస్కృతి ప్రదర్శనలు, బతుకమ్మ సంబరాలు ప్రేక్షకులను అలరించాయి. వందలాది మంది ముదిరాజ్ మహిళలు, యువత, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని వేడుకను మరింత రంగులద్దారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వైస్ ఛైర్మన్




డాక్టర్ బండ ప్రకాష్ మాట్లాడుతూ “ముదిరాజ్ యువత సామాజిక సేవతో పాటు రాజకీయ రంగంలో చురుకుగా పాల్గొనాలి. ఐకమత్యం మన సమాజానికి బలాన్ని ఇస్తుంది. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. సమాజ అభివృద్ధికి ఐక్యతే శక్తి” అని పిలుపునిచ్చారు. తదనంతరం సంఘ అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ “ముదిరాజ్ సమాజం ఏకమై ఉంటే అపారమైన శక్తి ఏర్పడుతుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సమాజ అభ్యర్థులు నిలబడేలా సంఘం సంపూర్ణ సహకారం అందిస్తుంది. రాజకీయంగా మన సత్తా చాటుదాం” అని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు, మహిళా ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధాన అతిథులు, కమిటీ సభ్యులు, కార్యక్రమం విజయవంతం చేయడంలో కృషి చేసిన వారికి సన్మానాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన వనభోజనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలు, ముదిరాజ్ బంధుత్వ భావన, సామాజిక ఐకమత్యం కలిసిన ఈ వేడుక ఘన విజయాన్ని సాధించింది. పాల్గొన్న వారంతా ఆనందంతో మునిగిపోయారు. ప్రధాన అతిథులు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ తెలంగాణ శాసనమండలి వైస్ ఛైర్మన్,బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘ అధ్యక్షుడుపాల్గొన్నవారు ముదిరాజ్ సంఘ నాయకులు, మహిళా మండలి సభ్యులు, యువత, పెద్దలు వందలాదిగా హాజరయ్యారు.

మన సాక్షి
గొంతుక
సోమవారం06అక్టోబర్2025

# అంగరంగ వైభవంగా ఘనంగా దుర్గాదేవి నిమజ్జనోత్సవం



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 5 //మన సాక్షి గొంతుక//దసరా దేవి శరన్నవరాత్రోత్సవాల భాగంగా పిండిప్రోలు గ్రామంలో కనకదుర్గమ్మ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారిని నవరాత్రులు ఘనంగా పూజించినారు. నవరాత్రుల అనంతరం కనకదుర్గ అమ్మవారి విగ్రహ నిమజ్జనం ఆదివారం పిండిప్రోలు గ్రామంలో భక్తి పూర్వకంగా వైభవంగా జరిగింది. తొమ్మిది రోజులపాటు భక్తులకు వివిధ అలంకారాల రూపంలో దర్శనమిచ్చి నా అమ్మవారిని ఈరోజు ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామంలో చెరువులోని నిమజ్జనం చేసినారు. అమ్మవారి నిమజ్జనోత్సవం సందర్భంగా పిండిప్రోలు గ్రామం అంతా జయ జయ ద్వానాలతో మార్మోగిపోయింది సాంప్రదాయ వాయిద్యాలు భజన బృందాలు నిత్య కళాకారులు ప్రదర్శనలు ఊరేగింపుకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిమజ్జన సమయంలో పూజారులు మంత్రం చరణాల మధ్య హారతులు సమర్పించగా భక్తులు తల్లిని దర్శించుకుని మంగళకరమైన జీవితం కోసం ప్రార్థించారు. ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయడానికి గ్రామంలోని యువకులు పెద్దలు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గమ్మ యూత్ సభ్యులు గొలుసు.మల్సూరు సోమనబోయిన.రామారావు అయితేనబోయిన.ప్రవీణ్ నూకల. వీరబాబు పరికపల్లి రామకృష్ణ గోకినపల్లి నవీన్ జాల రవి జాల మల్లేశ్వరరావు జాల వెంకటేశ్వర్లు భోగినపల్లి కృష్ణ జక్కుల సురేష్ జక్కుల హరీష్ పరికిపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

వెంకటాపురం అక్టోబర్ (5) మన సాక్షి గొంతుక న్యూస్ రిపోర్టర్ బోరా శివ నాగ ప్రసాద్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండలం, పాత్రపురం,గ్రామానికి చెందిన నరేష్ %o/శీ% బాబు వయసు 30 సంవత్సరాలు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కరెంట్ షాక్ కి గురయ్యాడు. వివరాలలోకి వేళితే నీళ్లు తాగటానికి ఫ్రిడ్జ్ డోర్ ఓపెన్ చేయగా షార్ట్ సర్క్యూట్ అయ్యి వికాతగివిగా పడిపోయాడు. పడిపోయిన వ్యక్తిని చూసి ఇంట్లో ని వాళ్లు హుటాహుటిన వెంకటాపురం గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు.డాక్టర్ గారు కరెంట్ షాక్ తగిలిన వ్యక్తిని పరీక్షించి మరణించాడని ధ్రువీకరించాడు. వివరాలు తెలుసుకున్న పోలీసులు హాస్పటల్ కి వచ్చి మృతుడి పరిశీలించి సంఘటన స్థలంలో ఏమి జరిగిందని వారి పెద్దలని చుట్టుపక్కల వారిని అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసుకున్నారు.



# ఘనంగా ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.శ్రీరామ విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణంలో నిర్వహణ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు పాఠశాల కరస్పాండెంట్ సూర్యదేవర వెంకటేశ్వరరావు – జ్యోతి ల చేతుల మీదగా పూలదండ వేసి నివాళులర్పన... ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ దాసరి స్వప్న మహేష్ ఆధ్వర్యంలో నిర్వహణ... ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణంలో ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ సూర్యదేవర వెంకటేశ్వరరావు, జ్యోతి ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్ మాట్లాడినారు. ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయులు చాలా కీలకమని, ముఖ్యులని ఆయన అన్నారు. గురువులను ప్రతి ఒక్కరూ పూజించాలని తెలిపారు. భావి భారత పౌరులను తయారు చేసే ఒకే ఒక్కరు గురువులని ఆయన వర్ణించారు. అలాంటి గురువులను ఎల్లప్పుడు గౌరవించాలని తెలిపారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సూర్యదేవర వెంకటేశ్వరరావు– జ్యోతి ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ స్వప్న మహేష్ పాల్గొన్నారు.

# ఘనంగా స్త్రీల మైత్రి పండుగ




తిరుమలాయపాలెం అక్టోబర్ 5 //మన సాక్షి గొంతుక//తిరుమలయపాలెం మండలం లోని బీరోలు గ్రామంలో ఆదివారం సి ఎస్ ఐ, సెంట్ మేరీస్ దేవాలయంలో స్త్రీల మైత్రి పండుగ ఘనంగా నిర్వహించారు. బీరోలు పాస్ట్రేట్ చైర్మన్ బెజ్జం సామెల్,... పూమణి ఇవాంజెలిస్టు వేముల ప్రకాశరావు.... లత రిటైర్డ్ పాస్టర్ కామల్ల యోహాన్.... భారతమ్మ ఆధ్వర్యంలో స్త్రీల మైత్రి పండుగ నిర్వహించారు. ఈ ప్రార్ధన కార్యక్రమానికి ఆఖ్యాపదేశకులుగా లతా హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రసంగికురాలు హేమలత ప్రసంగిస్తూ సమాజంలో స్త్రీ పాత్ర ప్రధానమైనది స్త్రీలను ఏసుక్రీస్తు గౌరవించి ప్రోత్సహించాడని, మంచి కుటుంబాన్ని సమాజాన్ని నిర్మించాలంటే క్రీస్తు బోధలు ఎంతో ఉపయోగకరమని కుటుంబాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంలో స్త్రీ పాత్ర కీలకమని, సమాజ సేవలో కూడా క్రీస్తును అనుసరించిన మదర్ తెరిసా వంటి స్త్రీలు సమాజానికే ఎంతో సేవ చేశారని మన కుటుంబంతోపాటు సమాజ సేవలో కూడా మహిళల కీలకమని మదర్ తెరిసా వంటి స్త్రీలు ఎంతోమంది క్రీస్తు బోధలను నమ్మి క్రీస్తు ప్రేమను ప్రపంచానికి చాటి చెప్పారని, యవ్వన స్త్రీలు, మహిళలు పరిశుద్ధంగా జీవించాలని పరిశుద్ధమైన కుటుంబాలను, సమాజాన్ని నిర్మించాలని క్రీస్తు బోధలు తెలియజేస్తున్నాయని, క్రైస్తవులకు పరిశుద్ధత ప్రాముఖ్యమైనదని, ప్రశుద్ధమైన జీవితం కలిగి ప్రతి స్త్రీ తమ కుటుంబాలకు దివిటీలుగా మారాలని, క్రైస్తవ మతం కాదని, మంచిని నేర్పించే మార్గం మాత్రమే అని అందరూ ఆ మార్గంలో నడిచి మంచి కుటుంబ సమాజ నిర్మాణానికి పునాదులు కావాలని బోధించారు. ఈ పండుగకు ముఖ్య అతిథులు పాస్ట్రేట్ ట్రెజరర్ లింగమల్ల ఇసాక్, దయాసిస్ కౌన్సిల్ సభ్యులు జీవన్, పాస్టర్ సెక్రెటరీ పప్పుల డానియల్, బూరుగు వెంకటరత్నం, బూరుగు సత్యానందం గుమ్మడి జాన్ నగేష్ తాటి పూలబాయ్,స్త్రీల మైత్రి వెన్నమల్ల లుదియా,గుమ్మడి జ్వాల,గోపోజి చిరంజీవి,కామల్ల విజయరావు, పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సుడిగాలి పర్యటన



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలంలో మంత్రి వర్యులు పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి సుడిగాలి పర్యటనలో భాగంగా మొదటగా ఇళ్లూరు మాజీ సర్పంచ్ రామారావు కుమారడుని ఆశీర్వదించడం జరిగింది. అనంతరం మధిర మండలం ఆతుకూరు గ్రామంలోని కోట రాంబాబు అనుచరుడు కంభంపాటి సురేష్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అలాగే సిద్దినేనిగూడెం లో వేమిరెడ్డి లక్ష్మారెడ్డి చనిపోయినందున వారి కుటుంబంను పరామర్శించడం జరిగింది.సైదల్పురం నెల్లూరు పెద్ద పుల్లయ్యని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాంబాబు,డి సి బి డైరెక్టర్ ఐలూరు వెంకటేష్ రెడ్డి,మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్,సిదినేని గూడెం సొసైటీ ప్రెసిడెంట్ కటికల సీతా, రామిరెడ్డి,దేవిశెట్టి రంగా,ఎన్నం కోటేశ్వరరావు,అమరవాది సత్యనారాయణ రెడ్డి,బాలు,జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:పార్టీ అవకాశం ఇస్తే గ్రామంలో మరింత అభివృద్ధి చేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం అని ఎంపీటీసీ స్థానానికి దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు అన్నారు.మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ స్థానాల్లో పోటీ కోసం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కమిటీకి గెలుపే లక్ష్యంగా దరఖాస్తులు సమర్పించారు.పార్టీ ఆదేశిస్తే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి అభివృద్ధికి పట్టం కడతామని,గెలుపే లక్ష్యంగా పోటీ చేసి కార్యకర్తల మద్దతు,ప్రజల దీవెనలతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.పెంబర్తి గ్రామ ఎంపీటీసీ స్థానానికి దరఖాస్తులు సమర్పించిన వారిలో జిల్లా నాయకులు గోదల వంశీధర్ రెడ్డి వారి సతీమణి రమాదేవి,అలాగే రేపాల కోటేశ్వర రావు సతీమణి భార్గవి ఉన్నారు.తెలంగాణ ఉద్యమ కారుడుసంకటి యాదగిరి జనగామ జడ్పీటీసీ స్థానానికి పోటీకి అవకాశం ఇవ్వాలని జిల్లా కమిటీకి దరఖాస్తులు సమర్పించారు.జడ్పీటీసీ గా అవకాశం ఇస్తే మండలంలోని గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేసి,పార్టీ సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు,జిల్లా ప్రధాన కార్యదర్శి గొలుసుల దుర్గేష్,అంబాల పెద్ద సంపత్,చిన్న సంపత్,బండ ప్రభాకర్,ఆత్మకూరి స్వామి,సంకటి రామ్ చంద్రం, బస్వరాజు మల్లేష్,దొమ్మాట నరేష్,డి.రామ్,కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కుటుంబం క్షేమంగా ఉండాలని

## పరిటాల ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుటుంబం ఆరోగ్యంగా,ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆదివారం ఎన్టీఆర్ జిల్లా పరిటాల ఆంజనేయస్వామి దేవాలయంలో మధిర మండలం ఇల్లూరు గ్రామనికి చెందిన యువత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితుల సారథ్యంలో హనుమాన్ చలీసా పారాయణం, అభిషేకం,హారతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు మాట్లాడుతూ భట్టి విక్రమార్క ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. ఆయన కుటుంబం సుఖశాంతులతో ఉండాలని భగవంతుడిని కోరుకున్నాం అని తెలిపారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై హనుమాన్ స్వామి దర్శనం పొందారు.ఈ కార్యక్రమంలో కోట రాకేష్,కోట%అ%వెంకటేశ్వర్లు,కోట నగేష్,కోట ఆశోక్,గద్దల వినయ్,గద్దల కళ్యాణ్ పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా

## కలిసిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం ఆత్కూరు గ్రామంలో డాక్టర్ కోటా రాంబాబు ముఖ్య అనుచరుడు సురేష్ వివాహ వేడుకకు హాజరైన సందర్భంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి,మిరియాల శ్రీనివాస్ రావు,కోశాధికారి పల్లపోతు ప్రసాద్ను అభినందించారు.ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి దుబాసి రాజేష్,గణేష్,ప్రచార కార్యదర్శి కె శ్యామ్ కార్యవర్గ సభ్యులు, నరేష్,ఇరుగు పుల్లారావు,మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల

## కాంగ్రెస్ నాయకులు షేక్ కరీం

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 5 //మన సాక్షి గొంతుక//మండల పరిధిలోని జింకలగూడెం గ్రామానికి చెందిన గ్రేటర్ ఇన్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్ సోదరుడు అయిన సయ్యద్ సిలార్ సాహెబ్ కుమారుడు అయిన సయ్యద్ జావిద్ రిసెప్షన్ కు వెళ్లి నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ ఇన్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్ మండల కాంగ్రెస్ షేక్ కరీం సయ్యద్ మదార్ షేక్ అల్లా బక్షి సయ్యద్ మదర్ షేక్ నాగుల్ మీరా షేక్ నిషార్ సయ్యద్ అసిఫ్ షేక్ నజీర్ మాజీ సర్పంచ్ లింగన్న బానోత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## తెల్లాకుల వెంకట నరసమ్మకు


## నివాళులర్పించిన నున్నా



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్

సిపిఎం మధిర డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు మాతృమూర్తి వెంకట నరసమ్మ ఇటీవల మరణించగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సోమవారం వారి ఇంటికి వెళ్లి వెంకట నరసమ్మకు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.నున్న నాగేశ్వరరావు వెంట పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ఉన్నారు.

# స్వయం ఉపాధి భవిష్యత్తు నిర్మాణానికి దారి చూపుతుంది




షాద్ నగర్.మన సాక్షి గొంతుకతిమ్మాపూర్:



"ఉద్యోగం మన అవసరాలను మాత్రమే తీరుస్తుంది, కానీ స్వయం ఉపాధి మన భవిష్యత్తును నిర్మిస్తుంది" అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై. రవీందర్ యాదవ్ అన్నారు. ఆదివారం తిమ్మాపూర్ గ్రామంలో పాశం గణేష్ ప్రారంభించిన "మన టీ టైం హోటల్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వయం ఉపాధి ద్వారా వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా, ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నాణ్యతతో పాటు ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వినియోగదారుల పట్ల మర్యాద, హోటల్ ఆవరణలో శుభ్రత పాటించటం వంటి అంశాలు వ్యాపార విజయానికి కీలకమని అన్నారు.హోటల్ నిర్వాహకులు పాశం గణేష్ను అభినందించిన రవీందర్ యాదవ్, యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, మాధవి గోపాల్ గౌడ్, చబ్రద్రకళ రాజేందర్ గౌడ్, ప్రసన్నలత యాదయ్య, నాయకులు శ్రీను, నరసింహా గౌడ్, పి. శ్రీనివాస్ గౌడ్, పట్నం చందు, గోవర్ధన్ గుప్తా, వెంకటేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభాకార్యాల్లో పాల్గొన్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి







మన సాక్షి గొంతుక.షాద్నగర్: బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆదివారం నాడు పలు శు భాకార్యాలలో పాల్గొన్నారు. మొదటగా బీజేపీ నాయకుడు శ్రీరామ్ రెడ్డి నివాసంలో నిర్వహించిన నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. అనంతరం అమీర్పేట్లో జరిగిన ఎంగేజ్మెంట్ ఫంక్షన్కు హాజరై వధూవరులను అభినందించారు.తరువాత షాద్నగర్ పట్టణంలోని వి కన్వెన్షన్ హాల్లో బీజేపీ నాయకుడు దినేష్ రెడ్డి సోదరి ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, సాంప్రదాయాలు, కుటుంబ బంధాలు మన సమాజ బలానికి ప్రతీక అని, ప్రతి శుభకార్యం ఐక్యతకు సంకేతమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో ప్రముఖ పాత్రికేయుడు మోహన్ రెడ్డి, బీజేపీ నాయకులు మహేందర్ రెడ్డి, రాజు నాయక్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న మధిర ఎమ్మార్పీఎస్ నాయకులు...........

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండలం సకినివీడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చింత్రాల వెంకటేశ్వర్లు నయోమి కుమార్తె రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న మధిర మండల ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి నాయకులు రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ,మధిర మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ పార్శిపు ఏనుక మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పల్లె పోగు స్వామి మాదిగ,రాయబారపు దాస్ మాదిగ,కూరపాటి ప్రభాకర్,కూరపాటి సురేష్ మాదిగ,ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు ఎస్.కె రంజాన్,సకినవీడు గ్రామఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించిన శ్రీలేఖకు ఘన సన్మానం

మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్

ఎర్రుపాలెం పట్టణ కేంద్రంలో గుమ్మడి రాజుల పూర్ణచందర్ స్వప్న దంపతుల కుమార్తె శ్రీలేఖకు ఈరోజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. వివరాల్లోకి వెళితే ఎర్రుపాలెం పట్టణ కేంద్రంలో వృత్తిరీత్య ఇస్త్రీ చేసుకుంటూ తన జీవనం సాగిస్తూన్నారు.ఇటీవల వెలువడిన ఎంబిబిఎస్ ఎంట్రన్స్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించి టాప్ టు కాలేజ్ లో ఒకటైన ఉస్మానియా వైద్య కళాశాలలో సీటు సాధించిన సందర్భంగా విద్యార్థినిని నవతరం బాద్యులు మరియు గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు కోట లోకేష్ గద్దల శ్రీనివాసరావు సగ్గుర్తి ముత్యాలరావు,మోదుగ సుధాకర్ సెంటర్ లో వున్న వ్యాపారస్తులు పగడాల వెంకటరెడ్డి కొప్పు ప్రసాద్ నందనంపాటి మురళీ టైలర్ దస్తగిరి పీరా సాహెబ్,సైకిల్ షాప్ బాబు సూరంశెట్టి వెంకటనారాయణ రమణ మంగళ పూడి వెంకటేష్ కోట వెంకటేష్,కోట నాగేష్ కోట వసంత్ కుమార్ కోట గోపి కోట కిషోర్ తదితరులు పాల్గొని కాబోయే డాక్టర్ శ్రీ లేఖ ను సన్మానించారు.శ్రీలేఖ ఎంబిబిఎస్ కు అయ్యే ఖర్చు మేధా చారిటబుల్ ట్రస్ట్ వారు అందిస్తున్నారు.

## చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రానికి చెందిన గడ్డం గణేష్(36) తన అక్క దగ్గర ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఉంటూ గతంలో ఉస్మానియా ఆసుపత్రిలో ప్రైవేటు ఉద్యోగిగా పనిచేశాడు . కాగా అతను కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలోనే శనివారం అర్ధరాత్రి ఇబ్రహీంపట్నం మున్సిపల్ లోని బైపాస్ రోడ్డు సమీపంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

మన సాక్షి
గొంతుక
సోమవారం06అక్టోబర్2025

# బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబంధు కార్యక్రమం






మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం ఎప్పటికీ మీతోనే కార్యక్రమంలో భాగంగా మన సాగర్-మెరుగైన సాగర్ అంటున్న మన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న అంత్యక్రియలు అనంతరం ఆత్మబంధు (భోజనాలు) పంపిస్తున్న మన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,రైతుబిడ్డ,అజరామర నాయకుడు-మన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,పలు మండలాల పరిధిలో గల వివిధ గ్రామాల్లో నిరుపేదలు మరణించారని తెలుసుకొని వారికుటుంబాలకి అండగా ఆత్మబంధు పంపిస్తున్న మన ప్రజా బంధువు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న మృతురాలు జానపాటి సైదమ్మ, అనుముల మండలం,హాజారిగూడెం మృతురాలు పిట్టల కిష్మమ్మ, తిరుమలగిరి సాగర్ మండలం, శిల్గాపురం మృతుడు సిలివేరు జోగయ్య, గుర్రంపోడు మండలం,చామలేడు మృతురాలు మొక్కోజి రామేశ్వరమ్మ, గుర్రంపోడు మండలం, ఎర్రడ్ల గూడెం మృతురాలు అప్పల రమణమ్మ,నిడమనూరు మండలం, నందికొండవారి గూడెం మృతురాలు బొప్పని మంగమ్మ, తిరుమలగిరి సాగర్ మండలం, బడాయిగడ్డ మృతురాలు కామల్ల నాగమ్మ, త్రిపురారం మండలం, కంపసాగర్ పైన పేర్కొన్న వారు స్వర్గస్తులు అయ్యినారని పాండన్నకు తెలియగానే వారి కుటుంబాలకి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబంధు కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క కుటుంబానికి 100 చొప్పున భోజనాలు పంపించడం జరిగింది.అణగారిన వర్గాలకు, నిరుపేద కుటుంబాలకు మన ఆత్మబంధు ఎల్లప్పుడు అండగా ఉంటుందని బుసిరెడ్డి పాండన్న పిలుపునిచ్చారు.సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్స్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరడమైనది. అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది అన్నం పరబ్రహ్మ స్వరూపం దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరిచేది ఒక్క అన్నదానం మాత్రమే అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.నిరుపేదలని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ ఆత్మబంధు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# హెూరేబు ప్రార్థన మందిరంలో ఘనంగా క్షేమాభివృద్ధి కూడికలు

## సంఘు క్షేమాభివృద్ధి కూడికలు పాల్గొన్న దైవ సేవకుడు సునీల్ అయ్యగారు,





మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలు నల్లగొండ జిల్లా మల్లేపల్లి మండలం కోల్ ముంతలపాడు గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి హెూరేబు ప్రార్థన మందిరంలో సంఘు క్షేమాభివృద్ధి కుడుకలు ఘనంగా నిర్వహించారు ఇట్టి సంఘుక్షేమాభివృద్ధి కుడికల్లో దైవ సేవకుడు సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సంఘుక్షేమాభివృద్ధి కుడుకలు మూడు రోజులు నిర్వహించారు మొదటి దినము కంటే ముగింపును మహిమ కరంగా జరిగించిన దేవునికే మహిమ ఘనత చెల్లును గాక , ఇట్టి కుడికల్లో ప్రతి విశ్వాసి కుటుంబంతో సహా పాల్గొనడం జరిగింది .ఈ కూడికల అనంతరము సేవకుడైన సునీల్ అయ్యగారు మాట్లాడుతూ నిజమైన దేవుడు ఏసుక్రీస్తుఅని చనిపోయి మరలా బ్రతికిన దేవుడు ఒక క్రీస్తు మాత్రమే అని అది నేను చెప్పే మాట కాదు చరిత్ర చెబుతుందని ఇంత గొప్ప దేవుని విషయంలో విశ్వాసులుగా పిలవబడుతూ ఆయన రక్తంలో కడగబడిన ప్రతి విశ్వాసి భయ భక్తులతో చిన్నలు మొదలుకొని పెద్దలు ఎవరైనా భయ భక్తులతో జీవించాలని ఈ లోకానికి వేరై జీవించాలని దేవుని రాజ్యానికి సమీపంగా జీవించాలని ఆయన అన్నారు రాకడ దినాలలో అంత దినాలలో మనము ఉన్నాము గనుక ప్రతి ఒక్కరు కూడా భయభక్తులతో దేవుని సన్నిధిలో దేవుని ఆజ్ఞలు తో నడవాలని కాలం సమీపించినదని ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని అని అన్నారు అంతేకాకుండా ఇంత మహిమ కరంగా జరిగించిన దేవునికి మహిమ ఘనత ప్రభావం ఆయనకే చెల్లును గాక అని అన్నారు.ఇట్టి కార్యక్రమాలలో దైవ సేవకులతో పాటు సహాయ సేవకుడైన ఇమ్మానియేల్ అయ్యగారు వీరితోపాటు పరిచర్య బ్రదర్స్ అయినటువంటి విక్టర్,తిమోతి, జయానంద్, సీనియర్ విశ్వాసులైన యేసు రత్నం,లోవరాజు, ప్రేడిపాల్ , హెూసన్న, శ్యామసోను,రూబేన్, జగన్, జాషువా, ప్రవీణ్,నెహేమియా, ఇంకా అనేకమంది విశ్వాసులు మరియు యవనస్తులు ,పాల్గొన్నారు, పాల్గొన్న ప్రతి విశ్వాసులకు ప్రేమ విందు ఏర్పాటు చేయడం కూడా జరిగింది

# వడియారంలో పెట్రోల్ పోసి నిప్పు అంటించిన కేసులో ముగ్గురు రిమాండ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 5మెదక్ జిల్లా వడియారం గ్రామంలో ఈనెల 3వ తేదీన దొంగలుగా భావించి జంగారై గ్రామానికి చెందిన మోహన్, మహిపాల్, అనే వ్యక్తిపై పెట్రోల్ చల్లి నిత్యం నిప్పండించిన సంఘటనలో వడియారం గ్రామానికి చెందిన రామకృష్ణ,రమేష్, అనిల్, ముగ్గురు వ్యక్తులను రిమాండ్ చేసి తరలించినట్లు రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్ తెలిపారు, చేగుంట మండలం వడియారం గ్రామంలో ఈనెల 3వ తేదీన ఇద్దరు వ్యక్తులు బైకులు దొంగలిస్తున్నట్లుగా భావించిన గ్రామస్తులు వారిని చితకబాది వారిపై పెట్రోల్ చల్లి నిప్పంటించిన సంఘటన చోటుచేసుకుంది ఈ సందర్భంగా తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్ చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి లు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు పెట్రోల్ పోసిని పంపించిన మహిపాల్ అనే వ్యక్తి మరియు అతనితోపాటు మోహన్ అను ఇద్దరూ జంగా రాయి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు వీరిలో మహిపాల్కు తీవ్ర గాయాలు కాగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు, ఈ సందర్భంగా నేడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఐ వెంకట రాజా గౌడ్ మాట్లాడుతూ చట్టాన్ని ఎవరు కూడా అతిక్రమించకూడదని చట్టాన్ని ఎవరు కూడా చేతులకు తీసుకోకూడదని ఆయన తెలిపారు దొంగలుగా భావించి పెట్రోల్ చల్లి నిప్పంటించిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.

# రాజకీయాలపై దృష్టి పెట్టిన గ్రామస్థాయి యువత......



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 5 //మన సాక్షి గొంతుక//తిరుమలాయపాలెం పేరుపొందింది జల్లెపల్లి గ్రామం. అలాంటి గ్రామంలో నేను సైతం ఎన్నికల బరిలో గ్రామ ప్రధాన పౌరుడిగా నిలబడతానని ముందుకు వచ్చినాడు వెంపటి యాకయ్య.. తల్లి వెంపటి అయిలమ్మ వామపక్ష పార్టీలుగా బలమైన నేతగా గతంలో సిపిఎం పార్టీ నుంచి తమ మనుగల సాగించిన ఐలమ్మ కుమారుడు ఈ వెంపటి యాకయ్య. చదివింది డిగ్రీ, ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు స్థానిక జల్లెపెల్లి స్కూల్లో చదివినాడు, ఇంటర్మీడియట్ కూసుమంచి ఎస్వీఎస్ కాలేజీలో పూర్తి చేసినాడు, డిగ్రీ వచ్చేసి హైదరాబాదులో చేసినాడు, చదువుకునే స్కూలు రోజుల నుండి ఎంతో నేర్పు ఓర్పుతో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకొని ఏదో సాధించాలి అనే తపనతో ఆనాటి నుండే ప్రజా ఉద్యమాలకు నడుంబిగించాడు. యాకయ్యకు అబ్దుల్ కలాం అన్న అబ్దుల్ కలాం భావజాలాల అన్న ఎంతో అమితమైన ప్రేమ అభిమానం. అబ్దుల్ కలాం అడుగుజాడల్లో నడిచి ప్రజలకు ఎంతో కొంత సేవా చేయాలనే సేవా దృక్పథం కలవాడు. ప్రస్తుతం ఉన్న రాజకీయాల దృష్ట్యా ప్రతిపక్షం పార్టీనుంచైనా అధికారపక్షం పార్టీ నుంచైనా టికెటు వచ్చే పరిస్థితి లేనందున తాను గ్రామములో తన బలం నిరూపించుకునేందుకు స్వతహాగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగటానికి సై అంటున్నాడు. మరి ఇలాంటి పరిస్థితులలో గ్రామాలలో ఇప్పటికే ఎంతో కొంత అధికారపక్షం నుండి ప్రతిపక్షం నుండి సేవలు చేస్తూ ఊరికి కావాల్సిన పనులు చేపిస్తున్న నాయకుల మధ్యలో మరి తన ఆలోచన విధానానికి గ్రామస్థాయిలో గ్రామ ప్రజలు తనని ఏకీభవిస్తారా లేదా అనోది వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది చిన్ననాటి నుండి కమ్యూనిజం భావజాలంతో పెరిగిన యాకయ్య తన ఊరికి సేవ చేయాలనే దృక్పథంతో ప్రస్తుత రిజర్వేషన్ దృష్ట్యా తాను కూడా గ్రామానికి ఎంతో కొంత సేవ చేయాలని తాను గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తానో ప్రజలకు వివరిస్తానని గత పార్టీలకు ప్రస్తుతం ఉన్న పార్టీలకు వారు చేస్తున్న పనితీరును ఎండగడుతూ నేను గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రస్తుత ఎన్నికల బరిలో నిలబడతానని మీడియా ముఖంగా తెలియజేసినారు.



# కాంగ్రెస్ లో హెూరా హెూరి పోటీ.

## 13ఎంపిటిసిల స్థానానికి 40 మంది దరఖాస్తు జెడ్పిటిసి స్థానానికి 16 మంది దరఖాస్తు...

మన సాక్షి గొంతుక ప్రతినిధిబచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీలో హెూరాహెూరి పోటీగా దరఖాస్తులు వచ్చాయి. నేనంటే నేను అంటూ పోటీపడి మండల ఇంచార్జ్ బండ కింద హరిబాబు, మాజీ ఎంపీటీసీ ఎండి మసూద్ కు దరఖాస్తు పత్రాలను అందిస్తూ నాకే అవకాశం కల్పించాలి నేనే సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తను నాయకుని అని పోటీపడుతున్నారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు, ఎండి మసీదులు మాట్లాడుతూ ఈరోజు వరకు వచ్చిన దరఖాస్తు పత్రాలను జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, వారికి సమాచారాన్ని తెలియజేయడం జరుగుతుందని, పార్టీ కోసం కష్టపడ్డ వారికి సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలే అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు .

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు ,మండలల వారీగా విలేకరులు కావలెను.




Cell:9948686969 ,96763 33440